ప్రజాశక్తి

శుక్రవారం 8 మార్చి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

తగ్గిన మినుము దిగుబడి

మినుము పంట నూర్పుతున్న యంత్రం

- సాగు ఆలస్యమే కారణం !
- కౌలు రైతు అప్పుల పాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మిచౌంగ్ తుపాను ప్రభావం మినుము దిగుబడులపై పడింది. వరి మాగాణుల్లో మినుము సాగు ఆలస్యం కావడంతో దిగుబడులు భారీగా పడిపోయాయి. ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాళ్లు దిగుబడి రావడం గగనంగా మారింది. తుపాను దెబ్బకు వరికి సరైన గిట్టుబాటు ధర రాకపోవడం, మినుము దిగుబడులు పడిపోవడంతో కృష్ణాజిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో వ్యవసాయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు అప్పుల పాలయ్యారు. ఖరీఫ్, రబీల్లో, వరి, మినుము సాగు చేసిన కౌలు రైతుకు ఒక్కో ఎకరాకు సగటున రూ.14 వేలకుపైగా అప్పులు మిగిలాయని వాపోతున్నారు. ... కథనం 6లో

శివాలయాలు ముస్తాబు

వార్త 2లో

మహాశివరాత్రి సందర్భంగా విద్యుత్ వెలుగుల్లో యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయం

సమాజంలో మహిళల పాత్ర బహు కీలకం

సృజనాత్మకతకు మరో పేరు మహిళ. అమ్మగా, ఆలిగా, చెల్లిగా, ప్రేయసిగా, స్నేహితురాలిగా ప్రేమను పంచుతూ, ఆప్యాయతను అల్లుతూ, అనురాగంతో రాగమాలికల బంధాలు పెంచుతూ అనుబంధాలకు నిలయమవుతుంది. ప్రతి మగవాడి జీవితంలోనూ స్త్రీ పాత్ర లేనిదే అతని జీవితానికి అర్థం, పరమార్థం లేదని ఒప్పుకోక తప్పదు. అలాగే సమాజ నిర్మాణంలో కూడా స్త్రీ పాత్ర చాలా ముఖ్యమైనది. కానీ మహిళలు లింగ వివక్షను ఎదుర్కొంటూ సమానత్వం విషయాలలో మాత్రం వెనకబడుతున్నారని చెప్పాలి. మహిళ పని చేసే ప్రదేశాల్లోనూ వారిపై లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.వివక్షతో కూడిన ఆచారాలు, పద్ధతులు, అభిప్రాయాలతో సమాజంలోనే కాకుండా ఇంట్లో కూడా స్త్రీ పురుష సంబంధాల్లో అసమానతలు ఏర్పడి గృహహింసకు దారి తీస్తున్నాయి.

మహిళా దినోత్సవ ప్రత్యేకం 4, 5 పేజీల్లో

నిరసన తెలుపుతున్న ప్రజలు

ఓట్లు అడిగే అర్హత ఆ పార్టీలకు లేదు

- పాలకుల అసమర్థతకు గుణదల ఫ్లైఓవరే నిదర్శనం
- సిపిఎం నిరసన దీక్షలో సిహెచ్.బాబూరావు

వార్త 6లో

దర్శించండి ! | తరించండి !!

దేవదాయ ధర్మదాయశాఖ

శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి వారి దేవస్థానము

పెదకళ్ళేపల్లి, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా. ఫోన్ : 9491000723

మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ఆహ్వానము

మోపిదేవి మండలం, పెదకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులైన

శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి వారి వార్షిక దివ్యలీలా కళ్యాణ మహోత్సవములు

ది. 8-3-2024 శుక్రవారం కళ్యాణ మహోత్సవము

ది. 9-3-2024 శనివారం శ్రీ స్వామివారి రథోత్సవము

కావున భక్తులెల్లరూ విచ్చేసి శ్రీ స్వామివారిని, శ్రీ అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

శ్రీ స్వామివారి సేవలో...

అనువంశిక ధర్మకర్త
చల్లపల్లి రాజ వంశీయులు

ఎన్.ఎస్.చక్రధరరావు
సంయుక్త కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి (FAC)
మరియు వైదిక, పరిపాలన సిబ్బంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...

తల్లిగా మహిళ... సామాజిక వల్లిగా...
సమతను పంచే వనితకు వందనం...
స్త్రీ చైతన్యం... సామాజిక పురోగమనం.

గానుగుల సృజన - DCR
జి.హెలెన్ - ACR (Incharge)
సిహెచ్.అనసూయదేవి - ACR (Incharge)
డి.వెంకటేశ్వరరావు- ACR (Incharge)
మరియు సిబ్బంది

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు 8

8th MARCH

నగరపాలక సంస్థ - విజయవాడ

మాజీ మున్సిపల్ చైర్మన్ మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల వెంకటాచలం (చలం) అనారోగ్యంతో గురువారం హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మతి చెందారు. మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటాచలం మతి పట్ల ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను విచారం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, జగ్గయ్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటాచలం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని హాస్పటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. బి కన్వెన్షన్ నందు జరుగుతున్న బూత్ కమిటీ సమావేశంలో ఉన్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకి విషయం తెలియడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆటో బోల్తా, మహిళ మృతి

- నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆటో బోల్తా కొట్టి మహిళ మృతి చెందగా మరో నలుగురు కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చిల్లకల్లు గ్రామంలోని వైరా రోడ్డులో గురువారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం ఎగలాచికానిపేట గ్రామానికి చెందిన ఆటో గురువారం ఉదయం వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి మిరపకోతకు 12 మంది కూలీలతో బయలుదేరింది. చిల్లకల్లులోని రావూరి విశ్వనాథం ఇంటి సమీపంలో వచ్చిన ఆటోకు ఒక్కసారిగా కుక్కలు అడ్డొచ్చాయి. దీంతో డ్రైవర్ ఆటోను సడన్ బ్రేక్ చేయడంతో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో లావుడియా వరమ్మ (48) మృతి చెందింది. ఆటోలో గల బాణావత్ కాంతమ్మ, లావుడియా రాధిక, గుగులోత్ కమలమ్మ, లావుడియా హస్లి లు తీవ్ర గాయాలు పాలయ్యారు ఈ ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట హాస్పిటల్‌కు తరలించారు. వరమ్మ మతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి భర్త లావుడియా బాలు ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - వత్సవాయి : చిల్లకల్లు గ్రామంలోని వైరా రోడ్డులో గురువారం ఆటో ప్రమాద విషయం తెలుసుకున్న శ్రీరామ్ చిన్న బాబు హుటాహుటిన చిల్లకల్లు గ్రామంలో ఘటన స్థలానికి చేరుకుని దగ్గరుండి వారిని తమ కారులో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి, తీవ్ర గాయాల పాలైన వారిని మెరుగైన వైద్యం దగ్గరుండి విజయవాడ తరలించారు.

పలుచోట్ల మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ˆరువారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి అధ్యక్షతన ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ జనాభాలో సగంగా ఉన్న మహిళలకు అవకాశాలు కూడా పురుషులతో సమన స్థాయిలో కల్పించాలని, లింగ వివక్ష లేని సమాజం కావాలని, సమాన పనికి సమాన వేతనం, మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు, విద్యావకాశాలు, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారత జరుగుతుందని, అన్నారు. **ప్రజాశక్తి మైలవరం :** మైలవరం నారాయణ పాఠశాలలో ముంద ˆస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తల్లులకు పాదాభివందన కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం హరీష్, ఆర్ ఐ గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రత్నకుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు

- భాష్యం బ్లూమ్స్ ద్వితీయ వార్షికోత్సవ సభలో అతిథులు

పెనమలూరు : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సునాయాసంగా సాధించవచ్చని ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. గురువారం పోరంకిలో భాష్యం బ్లూమ్స్ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. బ్లూమ్స్ హురే పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు భాష్యం ముఖ్య సలహాదారు మైఖేల్ రాజ్ అధ్యక్షత వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యావిధానంలో మారుతున్న పరిస్థితులకను గుణంగా విద్యార్థులపై ఒత్తిడి లేకుండా భాష్యం బ్లూమ్స్ సరికొత్త విధానాలతో బోధనను అందిస్తూ తల్లిదండ్రుల ఆదరణను చూరగొనడం ముదావహమన్నారు.
మరో అతిథి బుల్లితెర వ్యాఖ్యాత, ప్రముఖ సినీ దర్శకుడు ఓంకార్ మాట్లాడుతూ విలువలు, నైతికత, క్రమశిక్షణ, విశ్వసనీయతకు పెట్టింది పేరు భాష్యం విద్యాసంస్థలని అన్నారు. ఉత్తమ విద్యా విధానంతో పాటు విలువలను నేర్పిస్తూ నేటి తరాన్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న చైర్మన్ భాష్యం రామకష్ణ కషి అభినందనీయమన్నారు. ఇంతమంది తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరగొని భాష్యం విద్యాసంస్థలు ఈ స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. భాష్యం ఖ్యాతి నలుచెరలా వ్యాపించి ఈ విద్యాసంస్థల నుండి ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులుగా ఉన్నత స్థానాలలో స్థిరపడడం వెనుక భాష్యం విద్యా సంస్థల శ్రమ కనపడుతుందన్నారు. భాష్యం బ్లూమ్స్ పూర్వ విద్యార్థి రేడియోలాజిస్ట్ డాక్టర్ కరిష్మారెడ్డి మాట్లాడుతూ మీలో ఒకరుగా ఉన్న నేను ఈ రోజు ఈ స్థాయిలో ఇక్కడ ఉండడానికి కారకులైన రామకష్ణ సార్ అలాగే ఉపాధ్యాయులకు కతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఉపాధ్యాయుల సహకారం నిరంతర కషితో ఏ విద్యార్థి అయిన ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. ఆ దిశగా ప్రతి విద్యార్థి కషి చేయాలన్నారు. భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ ప్రోగ్రామర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భాష్యం అంటే ఇప్పుడు అందరికీ సుపరిచితమని, ఎంతోమంది సామాన్య విద్యార్థులతో అసామాన్య ఫలితాలను సాధించిన ఘనత భాష్యం విద్యా సంస్థలకు దక్కుతుందన్నారు. అతిథులకు భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి స్వాగతం పలికారు. తొలుత అతిథుల చేతులమీదుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. విద్యార్థినీ, విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. కార్యక్రమంలో విజయవాడ జెడివో జోషి, భాష్యం బ్లూమ్స్ ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి : ఆంజనేయులు

మామిడితోటలు పరిశీలిస్తున్న పివి ఆంజనేయులు, తదితరులు

ప్రజాశక్తి - మైలవరం : వైరస్ సోకి నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం కింద ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. రైతు, కౌలు రైతు, మామిడి రైతుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పుల్లూరు పంచాయతీ కొత్తగూడెం, మంగాపురం గ్రామాల్లో వైరస్ సోకిన మామిడి తోటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, మరోవైపు ప్రకతి వైపరీత్యాలు వల్ల పంటచేతికి వచ్చే సమయానికి రైతు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మామిడి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యు లు చెరుకు వీరారెడ్డి మాట్లాడుతూ ఏడాది మామిడి రైతు తీవ్రంగా నష్టపోయారని పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. సల హాలు సూచనలు ఇవ్వాల్సిన అధికారులు పట్టాలేకుండా పోయారన్నారు. వెంటనే మామిడి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.సీతారెడ్డి, చనుమోలు సైదులు, రైతు సంఘం నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, భద్రం, రైతులు పాములపాటి బూసిరెడ్డి, శాంతారావు, రామ సుబ్బారెడ్డి, వేమిరెడ్డి రామకష్ణారెడ్డి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం రెడ్డిగూడెం మండలంలో గురువారం రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండలంలో రంగాపురం, రెడ్డిగూడెం తదితర గ్రామాలలో వైరస్‌కి కాపు లేకుండా నష్టపోయిన మామిడి తోటలను నాయకులు పరిశీలించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు, మామిడి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చెరుకు వీరారెడ్డి, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.సీతారెడ్డి, చనుమోలు సైదులు, రైతు సంఘం నాయకులు ఎం మాధవరెడ్డి, ఉయ్యూరు కష్ణారెడ్డి, రావుల సుబ్బారావు,మామిడి రైతులు శనగల గోపిరెడ్డి, గండ్ర వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: కృష్ణాజిల్లా ఉయ్యూరులో కృష్ణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన రన్నింగ్ పోటీలలో పెనుగంచిప్రోలు మండలంలోని వెల్లుర్తిపాడు గ్రామానికి చెందిన బుర్ర రాంబాబు, సాంబులు దంపతుల కుమారుడు బుర్ర పవన్ పురుషుల విభాగంలో మొదటి స్థానం గోల్డ్ మెడల్‌ను సాధించారు. అదే గ్రామానికి చెందిన ముచ్చు సత్యనారాయణ, సైదమ్మ దంపతుల కుమార్తె ఇందు మహిళల విభాగంలో ద్వితీయ బహుమతి, సిల్వర్ మెడల్‌ను అందుకుని ఈనెల 10వ తేదీన గుజరాత్‌లో జరగనున్న ఆల్ ఇండియా రన్నింగ్ కాంపిటీషన్స్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వీరు గురువారం తాతయ్య స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తాతయ్య వారిని సన్మానించి అభినందించారు.

25 నుంచి తిరుపతమ్మ చినతిరునాళ్ల

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: అధికారులు సమన్వయంతో పనిచేసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్లను విజయవంతం చేయాలని నందిగామ ఆర్‌డివో ఎ.రవీంద్ర రావు కోరారు. ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరగనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల ఉత్సవాలకు సంబంధించి గురువారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సత్రములు నందు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరునాళ్ళు ఐదు రోజుల పాటు ఆలయం వద్ద, గ్రామంలోనూ పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలని, భక్తులకు త్రాగునీరు సరఫరా చేయాలని, ఆర్ టి సి వారు ఐదు రోజుల ప్రత్యేకమైన బస్సులు నడపాలని కోరారు.

శివరాత్రికి శివాలయాలు ముస్తాబు

ముస్తాబైన వెల్వడంలోని బాలకోటేశ్వరస్వామి దేవాలయం

ముస్తాబైన పెద్దకళ్లేపల్లిలోని దుర్గానాగేశ్వరస్వామి దేవాలయం

ప్రజాశక్తి మైలవరం : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వెల్వడం గ్రామంలో ఉన్న బాల కోటేశ్వరస్వామి దేవాలయం నూతన శోబగులుదిద్దుకుంది. మూడు రోజులపాటు జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి ఎంతో ఘనమైన వైభవం ఉంది. సుమారు 150 సంవత్సరాల క్రితం నాటి గ్రామ పెద్దదివంగత ఎర్రమల కష్ణారెడ్డికి శ్రీ బాల కోటేశ్వర స్వామి కలలో దర్శనమిచ్చి చెప్పిన చోట తన ఆలయాన్ని నిర్మించాల్సిందిగా వాక్కు ఇవ్వడంతో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయ నిర్మాణం జరిగిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. కష్ణారెడ్డి తదనంతరం ఆయన వంశీకులు నేటి వరకు ఇక్కడ తిరు నాళు ళ్ళనిర్వహించడం ఆనవాయితీగా మారింది.

మూడు రోజులు ఉత్సవాలు : బాల కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి తిరునాళ్ళు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయి. మొదటి రోజు అభిషేకాలు, పెద్ద కోనేరు వద్ద పిత్ర తర్పణాలు, ప్రబల ఊరేగింపు, కళ్యాణ ప్రభోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. 9 తేదీన రథం ఊరేగింపు, అఖండ హారతి, కూచిపూడి, భరతనాట్యం, చింతామణి మొదలైన సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ తిరుణాలకు వివిధ ప్రాంతాల నుండి ప్రతి ఏడాది సుమారు2,3 లక్షల మందికి పైగానే వస్తుంటారు.

మహాశివరాత్రికి పెదకళ్లేపల్లి ముస్తాబు :

ప్రజాశక్తి-మోపిదేవి : దక్షిణ కాశీగా ఖ్యాతి పొంది దుర్గా నాగేశ్వరస్వామి కొలువుదీరిన పెదకళ్ళేపల్లి మహాశివరాత్రికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇక్కడ దేవాలయంలో మరో ప్రత్యేక విశేషం జగత్ జ్యోతి ప్రకాశం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శుక్రవారం రాత్రి తెల్లవారుజామున 2 గంటలకు స్వామి కళ్యాణం లింగోద్భవ సమయంలో వేద పండితులు నిర్వహిస్తారు. ఈ కళ్యాణం జరిపే తీరు మహా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ కళ్యాణం అనంతరం భక్తులకు కుంకుమ భరణలు ప్రసాదంగా ఇస్తారు. ఇక్కడ కళ్యాణం తిలకించిన చాలామంది యువతీ యువకులకు శీఘ్రమే కళ్యాణం జరుగుతుందని నానుడి. కళ్యాణం జరిగిన మరుసటి రోజు శనివారం రాత్రి పెదకళ్ళేపల్లి పురవీధులలో స్వామివారి రథోత్సవం కనుల పండుగగా జరుగుతుంది. ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న మోపిదేవి సుబ్రమణ్య స్వామి దేవస్థానం సంయుక్త కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకొని కల్లేపల్లి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నట్లు ఆయన గురువారం వివరించారు. భక్తులకు మంచినీటి పంపిణీ మజ్జిగ పంపిణీ, అన్న ప్రసాదాలు తదితరాలతోపాటు భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు

విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : 2023-24 వ సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన బెస్ట్ ఉపాధ్యాయులను సముచితంగా గౌరవించి సత్కరించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చిన అవుటపల్లి పుణ్యా చారిటబుల్ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం సంయుక్తంగా గన్నవరం మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు, ఆత్కూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థులు, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు మొత్తం 750 మందికి లక్ష రూపాయల విలువైన పరీక్ష కిట్లను అందజేశారు. పాఠశాలల్లో బెస్ట్ రిజల్ట్ సాధించేందుకు పాటుపడిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి సముచితంగా సన్మానించి గౌరవించే కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు మాట్లాడుతూ.. సమాజ సేవకు రోటరీ క్లబ్, పుణ్యా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రొటేరియన్ లు టి ఎస్ ఆర్ కే ప్రసాద్, నర్రా సీతారామారావు పాల్గొన్నారు.

వీరపనేనిగూడెం హైస్కూల్లో విద్యార్థులకు కిట్స్ అందజేసిన దృశ్యం

సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి, గుడివాడ రూరల్: గుడివాడ మండలం బిళ్లపాడు గ్రామంలో వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా వెనిగండ్ల రాము ఇచ్చిన సుమారు 60,000 రూపాయల విలువగల ,రెండు ఇస్త్రీ బండ్లు,రెండు ఇస్త్రీ పెట్టెలు, ఒక కూరగాయల బండిని 3 కుటుంబాల వారి కుటుంబ పోషణ నిమిత్తం గుడివాడ పార్టీ అధ్యక్షులు వాసే మురళీకష్ణ చేతుల మీదగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిళ్లపాడు గ్రామ పార్టీ నాయకులు కర్రే వెంకటగిరి, అవ్వారు కిరణ్, వేములపల్లి భవాని,మెండు జోజి బాబు, గొరిపర్తి. నాగేశ్వరరావు, ఆరేపల్లి. నాంచారమ్మ పాల్గొన్నారు..

విద్యతో మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్ అనిత అన్నారు. గురువారం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం జరిగిన సభలో అనిత మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు ఆసక్తి కలిగిన రంగాలలో సాధన చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, తదనుగుణంగా సాధన చేయాలని సూచించారు. 2022-2023 విద్యా సంవత్సరంలో అన్ని తరగతులలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన బాల బాలికలకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు అజ్మీర వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, అమ్మన్న, అనంతయ్య, ఏసుబాబు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులపై నిఘా

- ఎన్నికల అధికారి భాస్కరరావు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను చాలా జాగ్రత్తగా లెక్క కట్టాలని ఎన్నికల అధికారి భాస్కరరావు సూచించారు.గురువారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు ఆదేశాల మేరకు ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఎన్నికల వ్యయం పర్య వేక్షణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిక్ సర్వలేన్స్ టీములు, వీడియో సర్వేలెన్సు టీములు వీడియో వ్యూయింగ్ టీము లు, ఎం సి ఎం సి టీములు ఎన్నికలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రతిరోజు అకౌంటింగ్ టీమ్ కు నివేదికలు అందజే యాలన్నారు. వారు షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లు నిర్వ హించి అందులో ఎప్పటికప్పుడు సంబంధిత అభ్యర్థుల ఖర్చులను నమోదు చేసి సమగ్ర నివేదిక తయారు చేసి ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులకు పంపాలన్నారు. పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థి 95 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు పరిమితి ఉంద న్నారు. అలాగే శాసనసభకు పోటీ చేస్తున్న అభ్యర్థి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు పరిమితి ఉంద న్నారు. శిక్షణ తరగతుల్లో మీడియా నోడల్ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీములు పాల్గొన్నారు.

మొక్కుబడిగా పెడన మండల సమావేశం

ప్రజాశక్తి పెడన : మండల పరిషత్ సర్వసభ సమావేశం గురువారం కార్యాలయంలో మొక్కుబడిగానే సాగింది. ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం పలు శాఖల అధికారులు డుమ్మ కొట్టారు. దీంతో చేసేది లేక వచ్చిన ఆయా శాఖల అధికారులు, సిబ్బందితోనే కొనసాగించారు. ఈ సమావేశంలో నందమూరి పంచాయతీలోని పలు గ్రామాలు తాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారనీ సర్పంచ్ పరసా నరసింహారావు ఎంపీపీ దష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై వాణి స్పందిస్తూ మరోవారం, పది రోజుల్లో ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ జయరాజు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరు : గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్), సాంఘిక సంక్షేమ శాఖ, నిఘా వర్గాలు, పోలీసు అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, ఆర్ అండ్ బి, వెలుగు శాఖ అధికారులు ఈ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు.

వైఎస్ఆర్ చేయూత జీవనోపాధికి తోడ్పాటు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : వైఎస్ఆర్ చేయూత పథకం మహిళల జీవనోపాధికి ఎంతగానో తోడ్పడు తుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పిసినికాడ నుండి వైయస్సార్ చేయూత నాలుగో విడత నిధులను బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా 45-60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ప్రతి సంవత్సరం రూ.18,750 చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను రూ.75,000 ఆర్థిక సహాయం అందించే క్రమంలో 2023-24 సంవత్సరానికి జిల్లాలో 1,10,539 మంది లబ్ధిదారులకు రూ.207.26 కోట్ల నాలుగో విడత నిధుల చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట.మునిమ్మ, మూడా చైర్మన్ బి. దుర్గ భవాని,ఆర్ డి ఓ, ఎం. వాణి, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఇలపర్రులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో గుడివాడ టిడిపి ఇంచార్జ్,అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కరపత్రాలు ప్రజానీకానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు , గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నందివాడ టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నందివాడ మండల టిడిపి నాయకులు చాట్రాగడ్డ రవి, ఉప్పల వెంకటేశ్వరరావు, కాకరాల సురేష్, సింగాల రాధాకష్ణ, ఇలపర్రు గ్రామ టీడీపీ నాయకులు డేరా చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వైద్యానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గన్నవరం : మానవత్వం పరిమళించిన స్నేహితులు ఒక విద్యార్థి జీవితాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చారు. గురువారం ఆ విద్యార్థి కుటుంబానికి 7500 ఆర్థిక సహాయం అందజేశారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో 7వతరగతి చదువుతున్న వెలగపూడి శ్రీకర్ అంతు చిక్కని వ్యాధి తో బాధపడుతున్నాడు. వైద్యానికి డబ్బులు లేక కన్న కొడుకుని చంపుకోలేక మానసిక వేదనకు గురవుతుంది శ్రీకర్ తల్లి లక్ష్మి మానస. విషయం తెలుసుకున్న పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు మిత్రులకు తెలియజేయగా స్పందించిన మిత్రబందం గన్నవరం గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్ర శేఖరరావు సంఘం సభ్యులను చైతన్య పరచి 7వేల 5 వందల రూపాయాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖరరావుతోపాటు కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు, విశ్రాంత అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు, ఇంటర్ నేషనల్ వాకర్స్ రాష్ట్ర సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గన్నవరం : పాఠ్యాంశాలను ఏకాగ్రతగా చదవటంతో పాటు పబ్లిక్ పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలకు తగినట్లు జవాబులు కచ్చితంగా రాయటం ఎంతో ముఖ్యమని వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అన్నారు. గన్నవరం బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువు తున్న బాలికలకు పబ్లిక్ పరీక్షలు ఎదుర్కొనేందుకు సన్నద్ధతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలు పాఠ్యాంశాల పట్ల అవగాహన పెంచుకుని వాటిని జవాబులు రూపంలో సక్రమంగా వ్యక్తపరచటం కీలకమని అన్నారు. రైటింగ్ స్కిల్స్ కూడా చాలా ముఖ్యమని అన్నారు. పబ్లిక్ పరీక్షలు 10 రోజుల గడువు ఉన్నందున ఇప్పటి నుంచి ప్రతి రోజు కనీసం 35 నిముషాల పాటు వివిధ ప్రశ్నలకు జవాబులు రాయటం సాధన చేయాలని సూచించారు. చిత్ర పటాలు, మ్యాపింగ్‌పై కూడా అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఒక అంశానికి సంబంధించి ఎన్ని విధాలుగా ప్రశ్నలు అడిగే అవకాశం ఉందో ముందుగానే గుర్తించి ఆ విధంగా జవాబులు రాసేలా విద్యార్థినిలు సమాయత్తం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. టెన్త్ లో 95 శాతం మార్కులు సాధించిన బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీ రాణి, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు..

కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ ఆదేశాల మేరకు గుడివాడ డి.ఎస్.పి పి. శ్రీకాంత్ పర్యవేక్షణలో సిఐ కె ఏసుబాబు ఆధ్వర్యంలో గురువారం నందివాడ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గాజులపాడు, రుద్రపాక, పోలుకొండ, తమిరిశ, జనార్ధనపురం, నందివాడ, తుమ్మలపల్లి, లక్ష్మీ నరసింహ పురం, కుదరవల్లి మొదలగు గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులను కేంద్ర బలగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాయని సిఐ ఏసుబాబు తెలిపారు.

'విద్యాలయ' 18వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ ఇంగ్లీషు మీడి యం స్కూల్‌లో పాఠశాల 18వ వార్షికోత్సవం వేడుకలను గురువారం స్థానిక పాటిమిదగల కమ్మవారి సత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా న్యాయమూర్తి దేవు నరసింహారావు విద్యాలయ స్కూల్ డైరెక్టర్ బొప్పన వెంకటవిజయభాస్కర్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో పారంభించారు.. పాఠశాల చిన్నారులు కూచిపూడి, జానపద, తదితర నృత ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో రైటప్ సిపిఎల్ 1. శీలం నారాయణరావు

ధాన్యం బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతులకు, ఉపాధి కూలీలకు రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కోసూరు, అవిరి పూడి గ్రామాలలో గురువారం పర్యటించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం సేకరించి 45 రోజులు దాటిన నేటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు మినుముతీత,నూర్పిడికి సిద్ధపడుతున్నారు. ప్రభుత్వం నుండి రావలసిన ధాన్యం బకాయిలు వస్తాయి అని ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు నేటికి రాకపోవడంతో నిరాశ చెంది మరోసారి అప్పులు చేసేందుకు సిద్ధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి రైతులు ఖాతాలో బకాయిలు జమ చేయాలని కోరారు. అలాగే గత సంవత్సరం మే గ్రామీణ ప్రాంతాలలో పనిచేసిన ఉపాధి కూలీలకు రెండు నుండి నాలుగు వారాల కూలీలు బకాయి పడినట్లు కూలీలు వివరించారని తెలిపారు.ఉపాధి కూలీలకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గుడ్లవల్లేరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈ నెల 6వ తేదీన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ సావిష్కర్ 2024, అదేరోజు ఎక్సప్లోర్స్ మీట్ - 2024 లను డిప్లొమా, బి.టెక్ విద్యార్థులకు కలిపి నిర్వహించగా, అందులో గుడ్లవల్లేరు ఏ.ఏ.ఎన్. ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ సాటారని పిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు.విద్యార్థులు సి.హెచ్.జగదీష్ కుమార్, జి.మణికంఠ, యూ.గుణ కార్తీక్, ఎస్.రజిత్‌లు సావిష్కర్ 2024 ప్రాజెక్ట్ ఎక్సిబిషన్ ఆటోమెటిక్ మిస్సైల్ లాంచింగ్ సిస్టంలో మొదటి స్థానాన్ని, సాంకేతిక పత్రాల సమర్పణ లో మేటవేర్స్అనే అంశంపై సి.హెచ్.జగదీష్ కుమార్ మొదటి స్థానాన్ని, ఎక్సప్లోర్స్ మీట్ - 2024 లో ఇ.సి.ఇ విభాగం విద్యార్థిని సాంకేతిక పత్రాల ప్రదర్శనలో కుమారి, యూ.వైష్ణవి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఓట్లు అడిగే అర్హత ఆ పార్టీలకు లేదు

- పాలకుల అసమర్ధతకు గుణదల ఫ్లైఓవరే నిదర్శనం
- సిపిఎం నిరసన దీక్షలో సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

గుణదల ఫ్లైఓవర్‌ను 15 సంవత్సరాలుగా పూర్తి చేయలేని వైసిపి, టిడిపి, బిజెపి నేతలకు నేడు ఓట్లు అడిగే అర్హత లేదని, పాలకుల అసమర్ధతకు గుణదల బ్రిడ్జి మొండిగోడలే నిదర్శనమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ లోపే గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, కాలువగట్టల వాసులకు పట్టాలు ఇవ్వాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమార్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గుణదల మూడు వంతెనల సెంటర్‌లో గురువారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను బాబూరావు ప్రారంభించి మాట్లాడుతూ నాడు టిడిపి. నేడు వైసిపి శాసనసభ్యులు ఆయా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. నాయకుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం బ్రిడ్జి పనులను ప్రజాప్రతినిధులే అడ్డుకున్నారన్నారు. కోర్టు కేసుల వల్ల బ్రిడ్జి పనులు జరగలేదని ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణం అయితే పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ నిర్మాణం విస్తరిస్తుందని, ఇప్పటికే నివసిస్తున్న ప్రజలకు అవస్థలు తప్పుతాయని అన్నారు. రాజధాని, రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడే నేతలు కనీసం ఒక బ్రిడ్జిని ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాలవకట్టల ప్రజలకు ఇళ్ల పట్టాలిస్తామని వైసిపి ప్రభుత్వం మోసగించి మొండిచేయి చూపిందని విమర్శించారు .గతంలోని టిడిపి ప్రభుత్వం బ్యూటిఫికేషన్ పేరుతో ఇళ్లు తొలగించడానికి పూనుకున్నప్పుడు సిపిఎం అండతో ప్రజలు పోరాడి ఇళ్లను కాపాడుకున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ముక్కముక్కలుగా ఇళ్లను తొలగించే ప్రయత్నం చేసిందన్నారు. కాలవ కట్టలపై విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట స్టార్ హోటల్ నిర్మాణం జరిగిందని, పలు ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లు, కళ్యాణ మండపాలు నిర్మించారని, కానీ కాలవగట్ల ప్రజలకు పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలవ కట్ట ప్రజల ఓట్లు కావాలి కానీ వారు పట్టాలకి అనర్హులని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాలవకట్టలపై దోమల సమస్య తీవ్రంగా ఉందని, దోమల నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం, నగరపాలక సంస్థ పూర్తిగా విఫలం చెందాయన్నారు. కాలవకట్టల వాసులను మోసం చేసిన బిజెపి, వైసిపి, టిడిపిలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సిపిఎం, కమ్యూనిస్టులకు ఒక్క అవకాశం ఇస్తే గుణదల ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు సాధించి దానిని పూర్తి చేయడంతో పాటు కాలువ కట్టల ప్రాంత ఇళ్లకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణరావు, కోట కళ్యాణ్, షకీలా, గోవిందు, అజయ్, ప్రసన్న ,లక్ష్మణ, లక్ష్మి, సాగర్, ప్రవీణ్, సుప్రజ, వెంకటేశ్వరరావు, కృష్ణ, కృష్ణమూర్తి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక న్యాయవాది ప్రవీణ్ మద్దతు తెలిపారు.

గుణదల మూడు వంతెన సెంటర్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న సిపిఎం నేతలు, స్థానికులు

లిటిల్ బ్రైన్స్‌లో వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, ఉపాధ్యాయినులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ టి.అపర్ణ స్త్రీలకు గర్భాశయ కేన్సర్ వ్యాధి లక్షణాలు, నివారణకు చర్యలు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనీల, పాఠశాల ప్రిన్సిపాల్ సుధ ప్రవీణా ముక్తేవి తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బోలో ఎడోల్‌సెంట్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మహిళలు నైపుణ్యాన్ని పెంచుకుని అన్ని రంగాల్లో సమర్ధులుగా మారితే వారే పురుషులతో సమానంగా ఎదుగుతారని ముఖ్యమంత్రి స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య అన్నారు. గురువారం కరెన్సీ నగర్‌లోని రెయిన్‌బో

చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో రెయిన్‌బో ఎడోల్‌సెంట్ క్లినిక్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రకతి పరంగా మహిళలకు అనివార్యంగా కొన్ని సమస్యలు ఉంటాయని ఆ సమయాల్లో ప్రభుత్వం వారికి అండగా ఉండేందుకు విధానాలు రూపొదించాలన్నారు. యువతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రెయిన్‌బో ఎడోల్‌సెంట్ క్లినిక్ ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ దామర్ల శ్రీశాంతి, ఆస్పత్రి క్లినికల్ డైరక్టర్ డాక్టర్ రాంప్రసాద్, వైద్యులు ఉమ మిక్కిలినేని, మనుజాస్తి, నిరుపమ, స్నేహ, సజన, వీణ, సుమలత, రాజు, వంశీ శివరామరాజు, శివసత్య ప్రసూన్, శ్రీకాంత్, రమేష్, యూనిట్ హెడ్ గుణశేఖర్, గాయత్రి, లత తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్యశిబిరం

సింగ్‌నగర్: అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అయాన్ హాస్పిటల్ ఫౌండేషన్ అధ్యక్షులు వావిలా రజనీకాంతశర్మ తెలిపారు. అయాన్ 'ఐ' ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరంలో అన్ని రకాల నేత్ర సమస్యలను ప్రముఖ వైద్యనిపుణులు పరీక్షిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'వెయ్ దరువెయ్' యూనిట్ సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ సోదరుడు హీరో సాయిరాం శంకర్ విజయవాడ నగరంలో సందడి చేశారు. తను నటించిన వెయ్ దరువెయ్ చిత్రం ఈ నెల 15న విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్‌లో భాగంగా గురునానక్ కాలనీ రోడ్‌లోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో సాయిరాం శంకర్ మాట్లాడుతూ వెయ్ దరువెయ్ చిత్రం పూర్తిస్థాయి కామెడీ యాక్షన్ చిత్రం అన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాలను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నిర్మాత దేవరాజ్ కొత్తూరు, జబర్దస్త్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన మినుము దిగుబడి

- సాగు ఆలస్యమే కారణం ! • కౌలు రైతు అప్పుల పాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లాలో 2,57,806 వేల ఎకరాల వరి మాగాణుల్లో రబీలో మినుము పంట సాగు చేశారు. మొత్తం సాగులో 80 శాతం విస్తీర్ణంలోని భూములను రెండు లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. మొదటి పంటగా సాగయ్యే వరి దిగుబడిలో భూ యజమానికి కౌలు చెల్లింపులకు, వరి సాగుకు పెట్టుబడులకు సరిపోతుంది. రెండో పంటగా సాగయ్యే మినుము దిగుబడులు బాగుంటేనే కౌలు రైతులకు రెక్కల కష్టంతో పాటు కుటుంబ ఖర్చులకు అంతో ఇంతో మిగులుతుంది. భూమిలోని తేమపైనే పంటదిగుబడులు ఆధారపడి ఉంటాయి. 80 నుంచి 90 రోజుల కాలవ్యవధి ఉండే మినుము సాగుకు నవంబర్ చివరి వారం వరకు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. మిచాంగ్ తుపాను కారణంగా 2023 డిసెంబర్ 5, 6 తేదీల్లో భారీ వర్షాలు కురవడంతో మినుము విత్తనాలు జల్లడానికి రైతులకు వీలుపడలేదు. పొలాల్లో నిల్వ ఉన్న నీరు పోయిన తర్వాత డిసెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు వరి మాగాణుల్లో మినుముల చల్లారు. ఈ ఏడాది ముందుగానే ఎండల తీవ్రత పెరిగింది. దీంతో పంట కాలం పూర్తవ్వకముందే మినుము తీతకు వచ్చేసింది. యంత్రాలతో నూర్పిడి పనులు (హార్వెస్టింగ్) పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గతేడాది ఆరు నుంచి ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి వచ్చిన మినుములు ఈ ఏడాది రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తున్నాయి.

ఎకరాకు రూ.14 వేల వరకు నష్టం

కృష్ణాజిల్లా ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మేడంకి వెంకటేశ్వరరావు తొమ్మిది ఎకరాలు, కొల్లూరు సతీష్ మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశారు. మొదటి పంట వరి సాగుకు ప్రైవేటుగా అప్పులు చేసి ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టారు. మిచౌంగ్ తుపాను సమయంలో వరి పనలు నీట మునిగిపోయాయి. ధాన్యం తడిచి మొలకలొచ్చింది. ఎకరాకు 36 బస్తాలు ధాన్యం దిగుబడి వచ్చింది. ధాన్యం నాణ్యత లేదనే కారణాన్ని చూపుతూ బస్తా (75 కిలోలు) రూ.900కు మాత్రమే రైస్ మిల్లర్లు కొనుగోలు చేశారు. ధాన్యం విక్రయించగా ఎకరాకు రూ.32,400 చేతికొచ్చింది. ఈ మొత్తంలో ఎకరాకు 15 బస్తాలు చొప్పున భూ యజమానికి రూ.13,500 కౌలుకు చెల్లించారు. వరికి పెట్టిన పెట్టుబడిలో ఎకరాకు రూ.21,500 రావాల్సి ఉంది. రెండో పంటగా సాగు చేసిన మినుముకు ఎకరాకు హార్వెస్టింగ్‌తో కలిపి మరో రూ.15 వేలు పెట్టుబడి పెట్టారు. ఎకరాకు రెండున్నర క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. క్వింటా రూ.9 వేలు చొప్పున మార్కెట్ ధరకు విక్రయించినా రూ.22,500 మాత్రమే కౌలు రైతుల చేతికి దక్కుతోంది. రెక్కల కష్టం దక్కకపోగా పెట్టిన పెట్టుబడిలో కౌలు రైతు ఒక్కో ఎకరాకు రూ.14 వేలు నష్టపోయారు. కొత్తపల్లి గ్రామంలో 870 ఎకరాల ఆయకట్టు ఉండగా 830 ఎకరాల్లో మినుము దిగుబడులు తగ్గాయి. అత్యధికంగా భూములు సాగు చేస్తున్న కౌలు రైతులు అప్పుల పాలయ్యారు. ఇది ఈ ఒక్క గ్రామంలోని కౌలు రైతుల పరిస్థితి కాదు... పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామానికి చెందిన వీరంకి గురునాధం రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. ఎకరాకు ఒక బస్తా మాత్రమే దిగుబడి వచ్చింది. రాజులపాటి శివశంకరరావుకు 8.5 ఎకరాలు కౌలుకు చేస్తున్నారు. ఎకరాకు రెండున్నర క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. హనుమంతపురంలో 450 ఎకరాలు ఆయకట్టులో 270 ఎకరాల్లో మినుము దిగుబడి రెండు బస్తాలకు మించలేదు. ఈ ఏడాది కృష్ణాజిల్లాలో కౌలు వ్యవసాయం చేసిన రైతులకు పెట్టిన పెట్టుబడులు చేతికి రాలేదు. అప్పుల పాలవ్వాల్సి వచ్చింది.

మహారాజశ్రీ గౌరవనీయులైన విజయవాడ 13వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో

IA No.421/2019 in OS No.74/2014

చిగురుపాటి సాయి వరప్రసాద్ మరియు ఇద్దరు ...పిటీషనర్లు

మరియు

కోనేరు శ్రీధర్ మరియు పదిహేనుమంది ...రెస్పాండెంట్లు

To,
R2. డోప్పలపుడి హరి కుమార్ S/o. వెంకటేశ్వర్లు, D.No.26-38-20, A.T. అగ్రహారము, గుంటూరు, గుంటూరు జిల్లా.
R12. మద్దినేని సాయి మాధవి, W/o. చైతన్య, D.No.59A-16-4/3C, పటమట, R.T.C కాలనీ, విజయవాడ

ఈ పై నెంబరు దావాలో పై రెస్పాండెంట్లను ప్రతివాదులుగా చేర్చుటకు పిటిషను దాఖలు చేయగా మీ హాజరు నిమిత్తము ది.11-03-2024 వ తేదిన వాయిదా వేసి యున్నారు. పై తేది ఉదయం గ॥ 10-30 ని॥ స్వయముగా గాని, వకీలు ద్వారా కాని పై కోర్టులో హాజరు అయి కోర్టువారితో మనవి చేసుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షములో విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
Md.KHALEELULLAH,
పిటిషనరు తరపు న్యాయవాది,
Office:Dr.No.27-25-29, Museum Back Side, Help Hospital Road, Governorpet, Vijayawada-520002, Cell:9440174246.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, గుడివాడ
ఓ.యస్.నెం.20/2023

బిట్వీన్:
Ivaturi Jayaram ...Plaintiff
And
Gokavarapu Suryakumari And 4 others ...Defendants

To,
(D1) Gokavarapu Suryakumari W/o Late Venkatapandu Ranga Rao, Hindu, aged 69 years, Homemaker, R/o.D.No.7/258a, Tilak Road, 7th Ward, Gudivada-521301, Krishna District.
(D3) Gokavarapu Parvathy, W/o Kasula Veeravenkata Lakshmi Narayana Rao, Hindu, aged 49 years, Medical Practitioner, D.No.23/194, Palnadu Road, Vinukonda Town, Guntur Distrcit.
(D4) Gokavarapu Venkata Lakshmi, W/o Matturi Srinivasu, Hindu, aged 47 years, D.No.15/221-1, A.P.S.R.T.C Employee, Satyanarayanapuram, Gudivada-521301, Krishna District.
(D5) Koda Sampath Kumar S/o Madhana Rao, Hindu, aged 70 years, Vasavi Dreams Plot No.E-210, Santhnagar, Road No.2, Zeck Colony, Hyderabad.

పై నెంబర్ గల దావాలో ప్రతివాదులు 1 మరియు 3 to 5 అను వార్లుకు దావా సమన్లు నిమిత్తం ది.22-03-2024 తేదిన వాయిదా ఉన్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు 1,3to5 అను ప్రతివాదులు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు పై కోర్టువారి ఎదుట తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానించ బడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.
వాయిదా తేది:22-03-2024
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
శ్రీ సి.రవికుమార్,
శ్రీ కె.బాలకృష్ణ,
వాది తరుపు న్యాయవాదులు,
గుడివాడ, సెల్:7093420723.

మహిళలు అవకాశాలు అందిపుచ్చుకోవాలి

• పలుచోట్ల ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తోట్లవల్లూరులోని యుటిఎఫ్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాజంలోని ప్రతి మహిళ తన సొంత శక్తి సామర్థ్యాలను గుర్తించి, ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి కషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆకాంక్షించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్ష చూపే నాటి రోజుల నుండి అన్ని రంగాలలో రాణించే స్థాయికి నేడు ఎదగటం ఎంతో శుభపరిణామం అన్నారు. సమాజంలో మార్పు అనేది మహిళల చైతన్యం వల్లనే సాధ్యమని, ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు సమాజంలో మహిళకు సముచిత గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి కెవి రామకష్ణయ్య, నగరపాలక సంస్థ నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మీ, శీలం భారతి నాగ కుసుమ రాణి, బందరు ఆర్డిఓ ఎం వాణి పాల్గొన్నారు.

ఈ ప్రపంచంలో ఎందరో విజేతలకు వెనకుండి నడిపించిన ఆదర్శమూర్తులు మహిళలని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లు నీలిమ అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు గురువారం స్థానిక లలితా కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం సమాజంలో సేవా కార్యక్రమాలు అందిస్తున్న పలువురి మహిళలను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ , కవిత బ్యాంకు చైర్మన్ కవిత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవటానికి లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యములో నిర్వహించిన సభలో పలువురు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణ మాట్లా డుతూ మహిళలను గౌరవించు కోవడం అంటే మాతృమూర్తినీ గౌరవించడ మెనన్నారు. పద్మావతి మహిళా హిందూ కళాశాల విశ్రాంత బోటని విభాగ అధిపతి ఏవి సుబ్బలక్ష్మి, మచిలీపట్నం రోటరీ క్లబ్ కార్యదర్శి అనుపమ ముఖర్జీ, విశ్వవిద్యాలయ మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డా. ఎల్ సుశీల, ఇంజినీరింగ్ కళా శాల ప్రిన్సి పాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో తోట్లవల్లూరు ప్రాథమిక మెయిన్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిధ రంగాలలో సేవలు అందించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది మహిళలను దశ్యాలువాలు,పూల బొకేలతో సన్మానించారు. మండల యుటిఎఫ్ అధ్యక్షురాలు సిహెచ్. మైథిలి, ప్రధాన కార్యదర్శి ఎం. విజయశ్రీల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి ఎస్. పి. మనోహర్ కుమార్, జిల్లా కార్యదర్శి అబ్దుల్ హబీబ్ లు ముఖ్యంగా పాల్గొని మహిళలను ఘనంగా సన్మానించి మెమొంటాలను అందజేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఉత్సవం లా జరుపుతూ, అసలు చరిత్రను విస్మరిస్తున్నారని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ శ్రీ వేద అన్నారు. గురువారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ సెల్ కన్వీనర్ ఆర్ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్రీ వేద మాట్లాడుతూ మహిళా దినోత్సవ స్ఫూర్తిగా మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలని, కుటుంబానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని అన్నారు. అనంతరం కళాశాల లో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి వి కె ఎస్ వి ప్రసాద్, డైరెక్టర్ రాజశేఖరరావు, మహిళా ఫ్యాకల్టీ లు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సస్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ చింతపల్లి సుగుణవతి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ డయాబెటిస్ మరియు చర్మవ్యాధులకు గల కారణాలు మరియు చికిత్స పద్ధతులను విద్యార్థులకు వివరించారు. అనంతరం మహిళా అధ్యాపకులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, కోఆర్డినేటర్ బి సత్య శ్రీ అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** బాలికల స్థాయి నుండి వృత్తి విద్యల పై అవగాహన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర బాలిక విద్యాభివృద్ధి శాఖ అధికారిణి భారతి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కష్ణాజిల్లా బాలిక విద్య అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో వకత్వ,వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కష్ణాజిల్లా బాలిక విద్యాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ సభలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు కె. జోస్నా దేవి అధ్యక్షతన నిర్వహించిన మహిళా దినోత్సవ సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో బాలిక విద్యాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంస్కతిక పోటీల్లో వృత్తి విద్య శిక్షణ కోర్సులకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వకృత్వ వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-కోడూరు :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోడూరు ఎస్సై పి.శిరీష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గురువారం కోడూరు మండల వెలుగు కార్యాలయం నందు జెఫామ్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో మహిళ సమైక్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ పద్మ ప్రియ, ఈవోపీఆర్డి నాగరావతి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మహిళలు పురు షులతో పోటీ పడుతూ అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతున్న పరిస్థితుల్లో అవకాశాలు అందిపుచ్చుకుని అసమాన ప్రజ్ఞావంతులుగా ఎదగాలని సుదీర్ టింబర్ డిపో అధినేత నూకల వెంకట సాంబశివరావు అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఏజీఅండ్యో ఎస్ కళాశాలలో గురువారం ఏర్పాటుచేసి కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని తన మాతమూర్తి దివంగత నూకల వెంకటసుబ్బమ్మ స్మత్యర్థం వివిధ రంగాల్లో విశేష ప్రతిభకలిగిన మహిళలతో పాటు కళాశాల విద్యార్థి నులను ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉయ్యూరు కమ్యూనిటీ హె ల్త్ సెంటర్ అధికారి జి తేజస్వి, చెరకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డి సుధారాణి, పడమట భువనేశ్వరీదేవి, ఎం శాంతి తదితరులను ఘనంగా సత్కరించారు. వినయ్ కుమార్ , బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లో మహిళాదినోత్సవం నిర్వహించారు. క్లబ్ క్యాబినేట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు, క్లబ్ అధ్యక్షు డు ఇస్మాయిల్ పాల్గొని బ్యాంక్ చీఫ్ మేనేజర్ బి అనూష కాంతి, ఇతర మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మహిళలు అన్ని రంగాలలో రాజకీయ ఉద్యోగ ఉపాధి పనుల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గౌరవించటం మన సాంప్రదాయమని ఉయ్యూరు సివిల్ జడ్జి కే శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని మంటాడ సచివాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సామాజిక విలువలు ఆర్థికలు గురించి జడ్జి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, గ్రామ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయం, ఎస్వీఎల్ క్రాంతి కళాశాల ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి కె విజయ కళ్యాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం సచివాలయం వాలంటీర్లు మండల పరిషత్ సిబ్బంది కి నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియాదేవి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే సతీమణి సింహాద్రి కెప్టెన్ లక్ష్మి, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, ఈ ఓ పి ఆర్ డి పి శైలజ కుమారి, రామకోటి పురం సర్పంచ్ ముడిమి లక్ష్మీ ,తిరుపతమ్మ పాల్గొన్నారు అదేవిధంగా ఎస్ వి ఎల్ క్రాంతి కళాశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ జగన్ మోహన్ రావు అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. అనంతరం కళాశాల విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డిగ్రీ కాలేజీలో పనిచేసే మహిళ లెక్చరర్ లకు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజు, బి ఆనంద్ కుమార్, హిమాలనీ దేవి పాల్గొన్నారు

బందరులోని కలెక్టరేట్‌లో...

బందరులోని కృష్ణా విశ్వవిద్యాలయంలో..

ఉంగుటూరులోని ఉషారామ కళాశాలలో..

వైఎస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి ఘంటసాల : బడుగుల జీవితాల్లో వైఎస్సాఆర్ బీమా పథకం వెలుగులు నింపుతుందని ఘంటసాల పాలెం సర్పంచ్ దోనె రజని కుమారి అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ లో ఘంటసాలపాలెం గ్రామానికి చెందిన గొరుముచ్చు వెంకట శ్రీనివాసరావు కాళ్ల కడుగుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మతి చెందాడు. మతునికి భార్య కోటేశ్వరమ్మ, ఒక కుమార్తె, కుమారుడు కలరు. ప్రమాదవశాత్తు మతి చెందటంతో సర్పంచ్ దోనె రజని, వైసీపీ నాయకులు దోనె వెంకటేశ్వరరావులు ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే వైఎస్సాఆర్ బీమా పథకంకు అర్హులుగా గుర్తించి పథకానికి కుటుంబ సభ్యులచే దరఖాస్తు చేయించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నగదు శ్రీనివాసరావు భార్య వెంకటేశ్వరమ్మ అకౌంట్లో జమ అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ, వైసీపీ నాయకులు దోనె వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బోలెం అర్జునరావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సోమిశెట్టి వెంకట బాబి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు... ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక సమక్షంలో మహిళా సాధికారిక షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభతోపాటు అవనిగడ్డ కోడూరు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గురువారం జిల్లా పరిషత్ మహిళా సాధికార నిధులు రూ 1.31 కోట్ల వ్యయంతో డి.ఎస్.పి రోడ్లో నిర్మించిన మహిళా సాధికార దుకాణ సముదాయాన్ని జడ్పీ చైర్మన్ హారిక, ఎమ్మెల్యే రమేష్ బాబు తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా అవనిగడ్డలోని కోడూరు కాలువ పక్కన ప్రధాన రహదారిపై అవనిగడ్డ కోడూరు రహదారికి 16.80 కోట్ల ఎంతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీటితోపాటు మరో మూడు రహదారుల నిర్మాణానికి కూడా ఒకేరోజు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గణిపేశ్వరం నుండి పెదపాలెం వరకు రహదారి పనులకు నిర్మాణాల కు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, ఎంపీపీ తుంగల సుమతి దేవి, అవనిగడ్డ కోడూరు జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, యాదవ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : ఏ ఊరు వెళ్లిన ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు రైతు భరోసా భవనం సచివాలయం ఆరోగ్య కేంద్రం కొత్త కొత్త హంగులతో స్వాగతం పలుకుతున్నాయని కష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక పేర్కొన్నారు. గురువారం మోపిదేవి మండలం మోపిదేవి లంక గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనిపిస్తున్న అభివద్ధి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి రాచబాట వేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ నరసింహారావు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

రామకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ జన్మదిన వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాజీవ్ సెంటర్లోని పెట్రోల్ బంకు పక్కన నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణ చేత కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్‌రామ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి అవనిగడ్డ కోడూరు మండల పార్టీల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు బాధర్ల లోలాక్షనాయుడు పాల్గొన్నారు

కేక్ కట్ చేస్తున్న బండ్రెడ్డి రామకృష్ణ

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి లు అన్నారు. స్థానిక కెడిసిసి బ్యాంకు వారి ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళను, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి, మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షులు బొమ్మి. రాణి, డ్వాక్రా యానిమేటర్ సీతా కుమారి, సీనియర్ బ్యాంకు ఖాతా దారులు వంగవీటి. పద్మ వతి, సొసైటీ ఉద్యోగి నాగ లక్ష్మి, బ్రాంచి ఎఎమ్ ఉషాను సత్కరించారు.

పవర్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్లో అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు గురువారం తెలిపారు. ఈనెల 6న మైలవరంలోని డాక్టర్ లక్కిరెడ్డి అమ్మిరెడ్డి ఫిట్నెస్ స్టేడియంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ వారి ఆధ్వర్యంలో 11వ ఉమ్మడి కష్ణాజిల్లా ఎక్విప్ట్, నాన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2024 జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, మాస్టర్ మెన్, ఉమెన్ విభాగాలలో పోటీలు జరిగాయన్నారు. ఉమెన్ విభాగంలో 6 గోల్డ్, 7 రజిత, 6 కాంస్య పథకాలు, మెన్ విభాగంలో2 గోల్డ్, 4 రజతాలు, 4 కాంస్యాలు మొత్తం 29 మెడల్స్ సాధించారన్నారు. తమ కళాశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుందన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను, ట్రైనింగ్ ఇచ్చిన పీడీలను అభినందించారు.

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళా దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా విజయవాడ మెట్రో రీజియన్ ఆధ్వర్యంలో 10 మంది మహిళలకు గురువారం కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. బ్యాంకింగ్ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న ఎస్ బి ఐ నేడు సామాజిక సంక్షేమ కార్యక్రమాల బాట పట్టిందని రీజినల్ మేనేజర్ ఏ వి ఆర్ సుబ్బారావు అన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో ఎ.కొండూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయవిజ్ఞాన సదస్సు సంకురాత్రి జనార్ధనరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి కె.మోతీలాల్ మాట్లాడుతూ చదువుకు మించిన ఆస్తిలేదని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి, ప్రిన్సిపల్ బేగమ్, ఎపిపి షేక్ బడేమియా, ఎజిపి మాళావత్ రాము, మాకరాజు, రాంమోహనరాజు, రాజవరపు శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.


ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం 8 మార్చి 2024

మహిళల్లో అక్షరాస్యత...ఆర్థిక సమానత పెరగాలి

డి.సి.ఆర్ సృజన...



ప్రజాశక్తి - విజయవాడ : పితృస్వామిక సమాజంలో మహిళల పట్ల వివక్షత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉందని, దానిని రూపుమాపడానికి అక్షరాస్యత, ఆర్థిక సమానత సాధించాల్సిన కర్తవ్యం ఎంతైనా ఉందని, ఆ దిశగా ఈ నాటి ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ (డి.సి.ఆర్) గానుగుల సృజన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా నగరపాలక సంస్థలోని మహిళా ఉద్యోగులు, అధికారులకు, కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఆమె...నేటి సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి నివారణకు ప్రభుత్వాలు తీసుకోవాల్సిన కర్తవ్యాలు... తదితర అంశాలపై వివరించారు. పురుషాధిక్య సమాజంలో పలు అంశాల్లో లింగ వివక్షత కొనసాగుతూనే ఉందని అన్నారు. అమ్మాయి కన్నా ...అబ్బాయి ఎక్కువ అనే భావన ఉండకూడదని అన్నారు. పెండ్లి చేసి పంపించే అమ్మాయికెందుకులే చదువు...అబ్బాయిని చదివిస్తే ఉద్యోగం చేసి సంపాదిస్తాడు...తమను ఉద్ధరిస్తాడనే భావన సగటు ఎక్కువ మందిలో ఉందని, ఇటువంటి ఆలోచనల్లో మార్పు వచ్చినప్పుడే ఆ సమాజం ముందుకు పోతోందని అన్నారు. అమ్మాయి-అబ్బాయిల మధ్య తక్కువ, ఎక్కువ అని పోలిక పెట్టరాదని అన్నారు. ఎవరూ కూడా తక్కువ కాదు...ఎక్కువ కాదని అన్నారు. అన్ని అవకాశాలు అందుబాటులో ఉంటే అబ్బాయిలకన్నా అమ్మాయిలే విద్యా, వైద్యం, వ్యాపార, ఇతర ఆయా రంగాల్లో రాణిస్తున్న అనుభవాలు ఎన్నో ఉంటున్నాయని అన్నారు. చిన్నపటి నుంచే అబ్బాయిలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న పరిస్థితులు కూడా నేటి సమాజంలో నెలకొన్నదన్నారు. ఇటువంటి భావన పోవాలన్నారు. ఈ నాటి ప్రభుత్వాలు గత మూడు దశాబ్దాల నుంచి అమలు చేస్తున్న సంస్కరణల వలన విద్యా, వైద్యం ఇతర అనేక రూపాల్లో ప్రోత్సాహకాలతో పాటు చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, బాలికలు, మహిళలు అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కుటుంబం కానీ... సమాజం కానీ అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలన్నా చదువు ప్రాధాన్యతను బాలబాలికల్లో అవగాహన తీసుకురావాల్సి ఉందన్నారు. ఇటువంటి ముఖ్యమైన కర్తవ్యాన్ని ప్రభుత్వాలు బాధ్యత తీసుకున్నప్పుడే బాలికల్లో అక్షరాస్యత లక్ష్యం నెరవేరడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆ దిశగా పని చేస్తున్నాయన్నారు. ఉద్యోగ, ఇతర పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించడానికి పలు చట్టాలున్నాయని, అవి దుర్వినియోగం కాకుండా పటిష్టంగా అమలు పరిచాలన్నారు. మహిళా ఉద్యోగులకు, కార్మికులకు ఎదురవుతున్న కష్ట-నష్టాలను బయటకు నిర్భయంగా వ్యక్తం చేయడానికి సరైన వేదికలు ఉండాలన్నారు. వర్కింగ్ ఉమెన్‌కు అటు ఇంట్లో..ఇటు బయట రెండు విధాలుగా పని వత్తిడి లేకుండా కుటుంబ సభ్యుల సహకారం, వారి ప్రోత్సాహం ఉన్నప్పుడే రాణించడానికి వీలుంటుందని అన్నారు.

సమాజంలో మహిళల పాత్ర బహుకీలకం

సృజనాత్మకతకు మరో పేరు మహిళ. అమ్మగా, ఆలిగా, చెల్లిగా, ప్రేయసిగా, స్నేహితురాలిగా ప్రేమను పంచుతూ, ఆప్యాయతను అల్లుతూ, అనురాగంతో రాగమాలికల బంధాలు పెంచుతూ అనుబంధాలకు నిలయమవుతుంది. ప్రతి మగవాడి జీవితంలోనూ స్త్రీ పాత్ర లేనిదే అతని జీవితానికి అర్థం, పరమార్థం లేదని ఒప్పుకోక తప్పదు. అలాగే సమాజ నిర్మాణంలో కూడా స్త్రీపాత్ర చాలా ముఖ్యమైనది. స్త్రీ లేనిదే అసలు భూమి మీద మనుగడ అనేది లేదు. సమాజ నిర్మాణంలో సగ భాగమైన స్త్రీ దేశ ప్రగతికి మూలం. మహిళల స్థితిగతులు బాగుపడందే సమాజం ఎన్నటికీ అభివృద్ధి చెందదు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో మహిళ పాత్ర బహుకీలకమైనది. రంగం ఏదైనా సరే, ఒకపురుషుడు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే అందుకు వెనుక భరోసా ఇచ్చే స్త్రీ పాత్ర అవసరముంది. అవని నుండి అంతరిక్షం వరకు రాజకీయ, కార్పొరేట్, వాణిజ్య, క్రీడా, విద్యా వైద్య రంగాలలో అతివల విజయాలకు హద్దులు లేవనిపిస్తోంది.

మహిళలు లింగ వివక్షను ఎదుర్కొంటూ సమానత్వం విషయాలలో మాత్రం వెనకబడున్నారని చెప్పాలి. భారతీయ సమాజంలో స్త్రీలు చాలా సంవత్సరాలుగా పురుషుల కంటే తక్కువ వారిగానే పరిగణించబడుతున్నారు. ఎంత ఎదిగినా, ఎన్ని విజయాలు సాధించినా లింగ వివక్ష కారణంగా ప్రతికూలతను పురుషుల నుండి ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇలాంటి న్యూనత కారణంగా వారు తమ జీవితంలో వివిధ సమస్యలతో, సవాళ్ళతో నిత్యం పోరాడుతూనే ఉన్నారు. ఎంత పురోగమించినా, ఈ ఆధునిక యుగంలోనూ మహిళలు చాలా కష్టపడుతూ, ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. భారతీయ సమాజంలో పాతుకుపోయిన ఆచార సంప్రదాయాలు, కొన్ని మత పరమైన కఠిన నిబంధనలు మొదలైన వాటి కారణంగా కొన్నిసార్లు మహిళలు ఇబ్బందుల పాలవుతున్నారు. కొన్నిచోట్ల స్త్రీలకు పురుషులతో సమానంగా స్వయం ప్రతిపత్తి, ఇంటి వెలుపల చైతన్యం, సామాజిక స్వేచ్ఛ మొదలైన వాటిలో సమాన ప్రవేశం కూడా లేదు.

అడుగడుగునా అగచాట్లే

విరిసీ విరియని మొగ్గల లాంటి పసిపిల్లలను సైతం కామాంధులు నిర్దయగా కాలరాచి నేల రాస్తున్నారు. వయసు తారతమ్యం, వావి వరుసలు అన్నీ మంటగలిసి పోతున్నాయి. కాపు కాయవలసిన కంచే చేను మేసి నట్లుగా తయారైంది సమాజ పరిస్థితి. బాపూజీ కలలు కన్న అర్ధరాత్రి స్వాతంత్ర్యం అన్నీ పుస్తకాలలో చదువుకోవడానికి, ప్రవచనాల రూపంలో వినడానికి చాలాబావుంటుంది ఆచరణ రూపంలో అణువంత కూడా ఆడవారికి రక్షణ లేదు. సమాజ ప్రగతిలో సగ భాగం ఆడవారు సాధించినా వారికి రక్షణ కల్పించే దిశగా ఏ ప్రభుత్వం అడుగులు వేయలేకపోతుంది. మహిళ పురుషుడితో సమానంగా చదువుకుంటూ, పురుషులతో సరి సమానంగా పోటీపడి ఉపాధి అవకాశాలు పొందగలుగుతోంది. అయినా బాధలు, బాధ్యతలు, అవమానాలు, ఆవేదనలు ఆడవారికి మాత్రమే పరిమిత మవుతున్నాయి.

పెరిగిపోతున్న అత్యాచారాలు

ఇటీవల కాలంలో బాలికలపై పెరిగిపోతున్న అత్యాచారాల ఘటనలు అందరినీ కలిచివేస్తున్నాయి. మహిళ పని చేసే ప్రదేశాల్లోనూ వారిపై లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

గృహ హింస

వివక్షతో కూడిన ఆచారాలు, పద్ధతులు, అభిప్రాయాలతో సమాజంలోనే కాకుండా ఇంట్లో కూడా స్త్రీ పురుష సంబంధాల్లో అసమానతలు ఏర్పడి గృహహింసకు దారి తీస్తున్నాయి. పురుషుడితో సమానంగా సంపాదిస్తున్నా కూడా ఇంట్లో చేసే పనుల్లో ఎక్కడా లోపం జరగకూడదనుకుంటాడు పురుషుడు. ఏదైనా తేడా జరిగితే కేవలం భర్త మాత్రమే కాకుండా అత్తమామలు, ఆడపడచులు, మరుదులు మాటలతో హింసిస్తారు. ఆర్థికంగా అండగా నిలిచిన భార్య ఉంచాల్సిన చోటు భర్త కన్నా అన్ని విధాల తక్కువ స్థానంలో ఉండాలన్న పురుషాహంకారం పురుషుల నరనరాల్లో జీర్ణించుకుపోయింది. కాలం ఎంత పురోగమించినా ఈ విషయంలో మహిళ ఇంకా అట్టడుగునే ఉంది.

మహిళలపై అత్యాచారాలను, హింసను, లైంగిక వేధింపులను నివారించాలంటే ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. కోర్టుల్లో విచారణ వేగంగా సాగి తీర్పులు త్వరగా వెలువడేలా చట్టాల్లో మార్పులు చేయాలి. ఉన్న చట్టాలను సక్రమంగా, కఠినంగా అమలు చేయాలి. ఇక్కడ స్త్రీకి కావలసింది ఒక్కటే! అదే ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు వేయడం. ఎన్ని రకాల సమస్యలు వచ్చినా వెరవని మనోబలాన్ని కూడాదీసుకుని జీవనపోరాటాన్ని సాగించడమే!... అందుకు కావలసింది చదువు, తన కాళ్లమీద తాను నిలబడగలిగే జీవనాధారం ఏర్పరచుకోవడం.

- కైకాల వెంకట సుమలత,
గుడివాడ, కృష్ణాజిల్లా, 9492656255

అంచెలంచెలుగా : ముత్యాల లక్ష్మీ సుధారాణి



పేరుకు తగ్గట్టగానే సుధారాణి చిత్రకళలో ఒక ఆణిముత్యమే... అంచెలంచెలుగా ఎదిగిన ఆమె కళా ప్రస్థానం స్ఫూర్తి దాయకం అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. విజయవాడ పటమట వాసి అయిన ముత్యాల లక్ష్మీ సుధారాణికి టపటపమని కనిపించిన బొమ్మలు గీయడం చిన్నప్పటి నుంచి అలవాటు...ఆ అలవాటే తన జీవిత దశను,దిశను మార్చాయని చెప్పొచ్చు.చదువుకునే రోజుల్లో నోట్ పుస్తకాల కవర్ పేజీల్లో ఉండే కార్టూన్ బొమ్మలు, వివిధ దిన పత్రికల లోగోలను గీస్తూ తనకు తానే ప్రేరణ పొందుతూ పుస్తకాలను బొమ్మలతో నింపేసి వాటిని భద్రంగా అలమారలో దాచుకునే ఆసక్తే ఆమెకి శక్తిని ఇచ్చింది. చిన్నవయసులోనే వివాహం జరగటం చిత్రలేఖనం కి ప్రత్యేక శిక్షణ ఇస్తారన్న విషయం తెలియకపోవడం తనని కాసింత కళకి దూరం చేసినా ఆర్టిస్ట్ అనుమకొండ సునీల్ కుమార్ గారి పరిచయం ఆయన దగ్గర శిష్యరికం దానికి తోడు భర్త రామకష్ణ ప్రోత్సాహంతో సుధారాణి జీవితం రంగుల లోకంగా మారింది. మాతృ మూర్తిగా తన బిడ్డలు కుమార్తె ప్రాజ్ఞ, కుమారుడు సాయినందన్ బాగోగులు, ఉన్నత చదువులను, గహిణి గా ఇంటి బాధ్యతలను చూసుకుంటూ సమయం దొరికినప్పుడల్లా తన కళా ప్రపంచంలో విహరిస్తూ సేద తీరుతూ అద్భుత కళాఖండాలను తీర్చిదిద్దుతున్నారు. బీకాం డిగ్రీ పూర్తి చేసి తనకు మక్కువైన డ్రాయింగ్ & పెయింటింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులో లోయర్ & హయ్యర్ గ్రేడ్ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైనారు. 2016 లో సునీల్ కుమార్ గారి ఆర్టేట్ ది స్కూల్ ఆఫ్ ఆర్టిస్ట్స్ లో విద్యార్థి గా చేరి చిత్రకళలో మెళుకువలను నేర్చుకుని ఇప్పుడు అదే ఆర్ట్ స్కూల్ లో 2022 నుండి ఆర్ట్ ఫ్యాకల్టీ గా చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ అంశంపై నిర్వహించిన రికార్డు ఆర్ట్ ఈవెంట్‌లో పాల్గొని పలువురు సీనియర్ చిత్రకారుల ప్రశంసలు పొందారు. 2020 సంవత్సరం లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాళీపట్నం ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఆల్ ఇండియా ఆన్లైన్ గణేషా ఆర్ట్ కాంటెస్ట్ లో ఎక్సలెన్సీ అవార్డు పొందారు. కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ నిర్వహించిన గాంధీ జయంతోత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. గత ఎనిమిది నెలలుగా ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ వర్కింగ్ కమిటీ మెంబెర్‌గా, ఉమెన్ వింగ్ కోఆర్డినేటర్‌గా ఉంటూ జయహో భారత్, ఆర్ట్ ప్యారడైజ్, ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ & కాంటెస్ట్,జయశ్రీ ప్రభాకర్ గారి శ్రీప్రభాతాలు, నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు, వేముల కామేశ్వరరావు గారి శత వసంతాల వేడుకల్లో బాధ్యతాయుతమైన విధులను నిర్వర్తిస్తూ ప్రస్తుతం స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ & ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ కి ప్రమోషనల్ ఇన్చార్జి గా సేవలందిస్తూ కళనీ కళా సంస్కతిని పెంపొందించేందుకు తన వంతు కషి చేస్తున్న సుధారాణి మరిన్ని అవార్డులు రివార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుందామా...!!

తల్లి ప్రోత్సాహంతో... : లలితా సౌజన్య

విజయవాడ కృష్ణలంక ప్రాంతానికి చెందిన లలితా సౌజన్యని విధి వక్రించి ఊహ తెలియక ముందే తండ్రిని పోగొట్టుకున్నా..అమ్మే అన్నీ తానై పెంచి పెద్ద చేసే క్రమంలో తన అభిరుచులకు తగిన విధంగా ప్రోత్సాహిస్తూ తనలో అంతర్లీనంగా దాగి ఉన్న సజనాత్మక శక్తిని వెలికి తీశారు. ఇంతలో పాఠశాల విద్య ను అభ్యసించే క్రమంలో డ్రాయింగ్ టీచర్ ఎస్.పి.మల్లిక్ పరిచయం ఆయన ప్రోత్సాహం తో పలు బహుమతులు, అవార్డులు,రివార్డులు పొందుతూ తాను ఈ రంగంలో మరింతగా రాణించేందుకు దోహదపడింది.చిత్రకళలో రాణిస్తూ పలు ప్రకతి చిత్రాలకు ప్రాణం పోస్తూ ఉన్నత చదువులలో సైతం మంచి మార్కులు సాధించారు. ఎంబిఎ కోర్సు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలయ్యారు. చిత్రకళపై ఉన్న మక్కువతో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ టెక్నికల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లోయర్ మరియు హయ్యర్ గ్రేడ్ పరీక్షల్లో ప్రథమ స్థానంలో పాసై 45 రోజుల పాటు టీచర్ ట్రైనింగ్ కోర్సు కూడా పూర్తి చేశారు. పది సంవత్సరాలుగా గురువు ఎస్.పి.మల్లిక్ పర్యవేక్షణలో ఆయనకి చేదోడుగా ఉంటూ సమ్మర్ క్యాంప్ లను నిర్వహిస్తూ చిన్నారులకు పెన్సిల్ షేడింగ్, పెన్ డ్రాయింగ్,ల్యాండ్ స్కేప్ పెయింటింగ్, క్రియేటివ్ క్రాఫ్ట్ వంటి విభాగాల్లో శిక్షణనిస్తూ వారిలో నిష్ణాతులైన వారిని ఉత్తమ చిత్రకారులుగా తీర్చిదిద్దుతున్నారు. నిత్యం ట్రావెలింగ్ చేస్తూ పలు ప్రదేశాలను సందర్శిస్తూ ఫోటోగ్రఫీ పై ఇష్టాన్ని పెంచుకుని కష్టమైనా కొండ ప్రాంతాలను సైతం సంతోషంగా అధిరోహిస్తూ తన మూడో కన్నుతో రమణీయమైన ఛాయా చిత్రాలను తన కెమెరాలో బంధించారు. ప్రస్తుతం స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంటెస్ట్‌కి ఎగ్జిబిషన్ ఇన్చార్జిగా సేవలందిస్తూ..తనకి మానసిక ఉల్లాసాన్ని అందించిన ఆర్ట్ ని హార్ట్ ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ కళనీ,కళా సంస్కతిని పెంపొందించేందుకు తన వంతు కషి చేస్తున్న సౌజన్య నిజంగా అభినందనీయురాలు. తాను క్లిక్మనిపించిన ఛాయా చిత్రాలతో సోలో ఎగ్జిబిషన్ నిర్వహించాలనే ఆశయంతో అడుగులు ముందుకు వేస్తున్న మన లలితా సౌజన్య కి ఆల్ ది బెస్ట్ చెబుదామా....

వీరంతా సాధారణ గృహిణులే.. తమ కుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూ తమలో ఉన్న కళాత్మక భావాలకు మెరుగులు దిద్దుకుంటూ ఇంతింతై వటుడింతైనట్లు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ రంగంలో రాణిస్తూ "ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్" మహిళా విభాగాన్ని ముందుకు నడిపిస్తూ మరింత మంది మహిళలకు తమ కళా నైపుణ్యాన్ని చాటుకునే అవకాశం కల్పిస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరి ప్రస్థానం గురించి తెలుసుకుందామా.... వీరందరూ మన విజయవాడ నగరానికి చెందిన వారు కావటం మనకి గర్వకారణం.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 10వ తేదీ బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించనున్న ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్, బెస్ట్ ఫ్రం ది వేస్ట్, పేపర్ క్విల్లింగ్‌లలో డెమో క్లాస్ ఈవెంట్‌కి ఆల్ ది బెస్ట్ చెబుదామా.

ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నైపుణ్యంతో కళారంగంలో రాణిస్తున్న మహిళామణులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గృహిణుల కళానైపుణ్యాలపై ప్రత్యేక కథనాలు

భర్త ప్రేరణతో ముందుకు : అరసవల్లి సంధ్యారాణి

విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఇందిరా నాయక్ కాలనీ లో నివాసం ఉంటున్న భర్త అరసవల్లి గిరిధర్ ప్రముఖ ఆర్టిస్ట్ & గ్రాఫిక్ డిజైనర్ నిత్యం ఆయన ఆర్ట్ వర్క్స్ ని చూస్తూ ప్రేరణ పొందుతూ...తనలో అంతర్లీనంగా దాగి ఉన్న సజనాత్మక శక్తికి మెరుగులు దిద్దుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నికల్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించే డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై..టిటిసి కోర్సుని కూడా పూర్తిచేసారు.అకడమిక్ క్వాలిఫికేషన్ బి.కామ్ (కంప్యూటర్స్). వివిధ సంస్థలు నిర్వహించిన చిత్రకళా వర్క్‌షాపులు, చిత్రకళా ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కొన్ని సంవత్సరాలుగా తరుణీ తరంగాలు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి బాలోత్సవం వంటి సంస్థలకు దసరా సాంస్కృతికోత్సవాలు, "స్ఫూర్తి" వారి సేవ్ స్పారో వంటి కార్యక్రమాలకు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. పెన్సిల్ షేడింగ్, వాటర్ కలర్స్, అక్రలిక్ కలర్స్ పెయింటింగ్స్ చేయటంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. గత సంవత్సరం స్థాపించబడిన ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్‌లో మహిళా విభాగానికి ఇన్చార్జిగా ఉంటూ జయహో భారత్, ఆర్ట్ ప్యారడైజ్, నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు,వేముల కామేశ్వరరావు శత వసంతాల వేడుకలు, రైతు ఆక్రందన ఏ మిచౌంగ్ తుపాను వంటి మెగా ఆర్ట్ ఈవెంట్స్ లో ముఖ్య భూమిక పోషిస్తూ పలువురి ప్రశంసలు అందుకున్నారు. వీరి పిల్లలు దేవ్ & నవ్య కూడా ఫోటోగ్రఫీ రంగంలో రాణిస్తూ అవార్డులు రివార్డులు పొందుతున్నారు.

పర్యావరణ హితమే మతంగా : మేడా రజని

క్వీన్ ఆఫ్ క్రాఫ్ట్స్‌గా పేరుగాంచి పర్యావరణ హితమే ఆవిడ మతంగా భావించి మట్టిలో మాణిక్యంమై మెరుస్తూ ఒదుగుతూ ఎదిగిన నైజమై పేపరే ప్రేరణ-అదే ఆమె ఆలోచన గా మెదులుతూ కాగితంతోనే కళా సజన చేస్తూ స్పందించే తత్వమే కళాత్మకంగా జీవిస్తున్న సజనాత్మక తరుణి మేడా రజని. మన విజయవాడ నగరంలో అయ్యప్ప నగర్... గణేష్ వీధిలో నివాసముంటున్న మేడా రజని..మచిలీపట్నం దగ్గర గిలకలదిండి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన మోకా స్వాములు, లక్ష్మి దంపతుల చివరి సంతానం.ముగ్గురు అక్కలు, ఇద్దరు అన్నలు అల్లారు ముద్దుగా ఆడుతూ పాడుతూ పెరుగుతున్న పసి వయస్సులోనే పేపర్లతో పలు ఆకృతులను కళాత్మకంగా రూపొందించి పలువురి మన్ననలు పొందేది. పదవ తరగతి వరకు చదువుకున్న రజనికీ భర్త మేడా సతీష్ రూపంలో మంచి క్రియేటివ్ సపోర్ట్ దొరికింది. తన భర్త సపోర్ట్‌తో సాధారణ గృహిణిగా ఉంటూ ఒక పక్క పాప సింధు, బాబు మంజునాథ్‌ల ఆలనా పాలనా చూసుకుంటూ ఖాళీ సమయంలో కాగితపు కళాకతులను సజిస్తూ ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకున్నారు. కాగితాల ద్వారా 'పేపర్ క్విల్లింగ్' ఆర్ట్‌ని సాధన చేస్తూ తద్వారా తాను ఆర్థికంగా బలపడుతూ, మరికొంత మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. శ్రీ 'క్రియేషన్స్' సంస్థను స్థాపించి క్రియేటివ్ క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ శిక్షణా తరగతులను ఆఫ్ లైన్ & ఆన్ లైన్ నిర్వహిస్తున్నారు. 'సింధు డిజైన్స్' అనే పేరు మీద కుటీర పరిశ్రమను స్థాపించి పలు శుభకార్యాలకు అందమైన ఆకతిలో పేపర్ బ్యాగులు, కాగితపు పూలతో చేసిన ఫ్లవర్ వాజ్ లు, బొకేలు పూల జడలు, పేపర్ క్విల్లింగ్ ఆర్ట్స్ తో చేసిన ఫోటో ఫ్రేములు, మైనంతో చేసిన కొవ్వత్తులు విక్రయిస్తూ తోటి మహిళలకు ఆసరా కల్పిస్తూ... ముందుకు సాగుతున్నారు.

మొదటిగా మచిలీపట్నంలోని పట్టాభి ఇనిస్టిట్యూట్ ద్వారా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఆర్ఎస్ఇటిఐ) శిక్షణా తరగతులు తీసుకున్నారు. ప్రస్తుతం గత రెండు సంవత్సరాలుగా ప్రముఖ మల్టీ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ పబ్లిషర్స్ "ఆస్టాజెన్" సంస్థలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ గా, సపోర్టివ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తూ నర్సరీ నుంచి పదవ తరగతి విద్యార్థులకు వేలల్లో వీడియో పాఠాలు, టీచింగ్ ఎయిడ్స్ ప్రిపేర్ చేస్తూ... సంస్థవారు కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల్లో నిర్వహిం చే ఆర్ట్ క్రాఫ్ట్ అవగాహనా తరగతులను ఉపయుక్త కరంగా బోధిస్తూ సంస్థ అధినేతల మన్ననలు/ అవార్డులు/ రివార్డులు పొందు తున్నారు. 2021 సంవత్సరంలో కాత్రేనికోనకి చెందిన క్రియేటివ్ హార్ట్స్ - ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అకాడమీ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లో తాను రూపొందించిన రాధాకష్ణ పేపర్ క్విల్లింగ్ ఆర్ట్‌కి అత్యుత్తమ పురస్కారం "గోల్డెన్ బ్రష్ అవార్డు" దక్కింది.. ప్రస్తుతం ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా ఉమెన్ వింగ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలను నెరవేరుస్తూ జయహో భారత్, ఆర్ట్ ప్యారడైజ్, ఫోటోగ్రఫీ కాంటెస్ట్,నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు, వేముల కామేశ్వరరావు శత వసంతాల వేడుకలు, స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ కి ప్రమోషనల్ ఇన్చార్జిగా సేవలందిస్తున్నారు.'మేడా రజని' భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం.

బాల్యం నుండి చి త్రకళపై మక్కువ: స్వాతి పూర్ణిమ

విజయవాడ పోరంకికి చెందిన స్వాతి పూర్ణిమకి బాల్యం నుంచి చిత్రకళపై మక్కువ ఎక్కువ ఉండటంతో ఖాళీ సమయాల్లో ఆటవిడుపుగా గీసిన బొమ్మల స్ఫూర్తితో తన కుమారుడు ప్రభుకు కూడా నేర్పించాలనే ఆలోచన తన భర్త ప్రోత్సాహం తన చిత్రకళా ప్రస్థానాన్ని మలుపు తిప్పింది. అనుమకొండ సునీల్ కుమార్ ఆర్ట్ మేట్ ది స్కూల్ ఆఫ్ ఆర్టిస్ట్స్‌లో తన కుమారునికి శిక్షణ ఇప్పించేందుకు వెళ్లి తనూ అక్కడే తనలో ఉన్న కళా నైపుణ్యానికి మెరుగులు దిద్దుకున్నారు. రెండు సంవత్సరాలుగా తాను మెరుగులు దిద్దుకున్న ఆర్ట్ మేట్ లోనే శిక్షకురాలుగా చిన్నారులకు చిత్రలేఖనంలో తర్ఫీదునిస్తున్నారు. గోరా సైన్స్ సెంటర్, తరుణి తరంగాలు వారునిర్వహించిన పలు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్నారు. జాషువా జయంతో త్సవాలలో భాగం గా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని ఇండిగో మూమెంట్‌లో యువ గాంధీ చిత్రాన్ని గీసి పలువురు ప్రశంసలను పొందారు. అమరావతి బలోత్సవంలో క్లే మోడలింగ్, బెస్ట్ ఫ్రం ది వేస్ట్ వంటి కాంటెస్ట్‌లకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్ షేడింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, అక్రలిక్ పెయింటింగ్‌లతో పాటు బెస్ట్ ఫ్రం ది వేస్ట్ వర్క్స్ చేయటంలో మంచి నేర్పరి. ఎనిమిది నెలలుగా ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ వర్కింగ్ కమిటీ మెంబెర్‌గా ఉంటూ ఉమెన్ వింగ్ కోఆర్డినేట ర్‌గా ఉంటూ జయహో భారత్, ఆర్ట్ ప్యారడైజ్, నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు, వేముల కామేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో విధులను నిర్వర్తిస్తూ తనవంతు కళాసేవ చేస్తున్నారు.ప్రస్తుతం స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ మరియు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలకు



కూడలి తిరునాళ్లకు శానిటేషన్ పూర్తి

ప్రజాశక్తి- నందిగామ : కూడలి తిరునాళ్ళ సందర్భంగా పారిశుధ్యం మెరుగు పరచినట్లు దాములూరు గ్రామ పంచాయతీ సర్పంచి గాదెల వెంకట రామారావు, పంచాయతీ కార్యదర్శి జీవన జ్యోతి తెలిపారు. గురువారం విలేకరులతో కూడలి తిరునాళ్ళ సందర్భంగా పంచాయతీ కి రూ. 2.50 లక్షల రూపాయల నిధులు వచ్చి నట్లు తెలిపారు. పంచాయతీ నిధులతో దాములూరు-తొర్లపాడు రోడ్డు మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.